తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శుక్రవారం-27- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 31 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# తొమ్మిదేళ్ల తర్వాత ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రయత్నిస్తా


- మరో ఐదేళ్లు కూడా సీఎం అయ్యేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని వెల్లడి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపాటు
- లిక్కర్ స్కాంలో వందల కోట్లు కవితకు ఎక్కడివి అని ప్రశ్న

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన చర్చకు తెరలేపారు. ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను పరోక్షంగా వెల్లడిస్తూనే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవి గురించి జగ్గారెడ్డి మాట్లాడుతూ, వచ్చే మూడేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని, ఆ తర్వాత ఐదేళ్ల కాలానికి కూడా ముఖ్యమంత్రి కావడానికి ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అయితే, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయిన తర్వాత తానూ ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రయత్నిస్తానని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

మిగతా 2లో..





# డేంజర్‌లో జూరాల ప్రాజెక్ట్

## ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులోని తొమ్మిదో నెంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి.. కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే ఇవాళ జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిరదన్నారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని హితవు పలికారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని.. పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని గుర్తు చేశారు. వట్టెం పంప్‌హౌస్ మునిగిపోయిందని.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. తాజాగా జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండడం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఫ్లో ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని, జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని 'ఎక్స్' పోస్ట్ ద్వారా సూచించారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరువు నష్టం కేసు విచారణ వాయిదా

- కేసు కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించిన రేవంత్
- లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై వ్యాఖ్యల వివాదం
- పీసీసీ అధ్యక్షుడి హోదాలో రాజకీయ ప్రసంగమేనన్న న్యాయవాది
- తదుపరి విచారణను జూలై 2కు వాయిదా వేసిన హైకోర్టు

2లో..




# ఆదివాసీ హక్కుల పరిరక్షణ బాధ్యత మంత్రి సీతక్క తీసుకోవాలి


## మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ ఒక లేఖ

ములుగు, (తెలంగాణ ముచ్చట్లు)

ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులు, కేసుల బెదిరింపులతో గూడేలను ఖాళీ చేయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్‌గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని అన్నారు.

మిగతా 2లో..





# హైదరాబాద్‌లో దంపతుల వెర్రి చేష్టల కుబాగోతం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్ అంబర్‌పేట్‌లో ఇద్దరు దంపతులు వెర్రి చేష్టలకు పాల్పడ్డారు. తమ ఇంటి టెర్రస్‌ను అడ్డాగా చేసుకొని తమ ప్రైవేట్ వీడియోలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ విషయం ఆ నోట ఈ నోట తెలిసి పోలీసుల వరకు వెళ్లింది. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి దంపతులు ఉంటున్న ఇంటిని రైడ్ చేశారు.

మిగతా 2లో..

# రైలు పట్టాలపై కారు నడిపిన యువతి

- రంగారెడ్డి జిల్లా నాగులపల్లి-శంకర్‌పల్లి మార్గంలో ఘటన
- అడ్డుకున్న స్థానికులను చాకుతో బెదిరించిన వైనం
- గంటల తరబడి రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- యువతిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

సోషల్ మీడియాలో లైకులు, షేర్ల కోసం యువత ఎంతకైనా తెగిస్తున్నారు. తాజాగా ఓ యువతి రీల్స్ మోజులో ఏకంగా రైలు పట్టాలపైనే కారు నడిపి తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. ఆమె నిర్వాకంతో గంటల తరబడి రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లాలోని నాగులపల్లి-శంకర్‌పల్లి రైల్వే మార్గంలో ఓ యువతి తన కారును రైలు పట్టాలపై నడుపుతూ కనిపించింది. సోషల్ మీడియాలో పోస్ట్ చేసేందుకు రీల్స్ చిత్రీకరించేందుకే ఆమె ఈ ప్రమాదకరమైన పనికి పాల్పడినట్లు తెలిసింది.

మిగతా 2లో..



# తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

- తిరుమలగిరిలో ఇద్దరు క్లర్కులు, 10 మంది ఏజెంట్ల పట్టివేత
- ఉప్పల్‌లో 10 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకున్న ఏసీబీ
- డీఎస్పీల ఆధ్వర్యంలో కీలక దస్త్రాల తనిఖీ

2లో..

# ఉద్యోగులు, పెన్షనర్లకు తీపికబురు

## పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం..

- నిధుల విడుదలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సుమారు 26,519 మందికి ప్రయోజనం చేకూరనుందని వెల్లడి
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల హర్షం

2లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఉద్యోగులు, పెన్షనర్లకు తీపికబురు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఓ శుభవార్త అందించింది. చాలా కాలంగా పెండిరగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులకు సంబంధించిన నిధులను విడుదల చేసింది. మొత్తం రూ.180.30 కోట్ల విలువైన వైద్య బిల్లుల బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీంతోరాష్ట్రవ్యాప్తంగా సుమారు 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిధులను విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండిరగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. ఈ పెండిరగ్ బకాయిలను విడుదల చేయడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిధులను విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండిరగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం .ఈ చర్య ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

# తొమ్మిదేళ్ల తర్వాత ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రయత్నిస్తా

(మొదటి పేజీ తరువాయి)



ఆ సమయంలో తన అభ్యర్థిత్వాన్ని ప్రజల ముందు ఉంచుతానని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కవిత ప్రతి విషయాన్ని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నా బయటకు వచ్చినా పెద్ద తేడా ఏమీ ఉండదని అన్నారు. కవిత మాట్లాడే మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని విమర్శించారు. సాధారణంగా తండ్రి రాజకీయ వారసత్వం కుమారుడికి వస్తుందని, ఒకవేళ కుమారుడు లేకపోతే కుమార్తెకు అవకాశం దక్కవచ్చని వ్యాఖ్యానించారు. తమ గురించి కవిత అనవసరంగా ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ''హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకు ఈ పంచాయితీ ఎందుకు?'' అని నిలదీశారు. ఢల్లీమద్యం కుంభకోణం వ్యవహారంలో కవిత ప్రమేయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ స్కాంలో పెట్టుబడులు పెట్టడానికి కవితకు ఇన్ని వందల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. తాము స్పందించే స్థాయి నాయకురాలు కవిత కాదన్నది తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత ఎందుకు ఇంత పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాన ప్రాధాన్యత కలిగిన నేతలని, వారు రాజకీయంగా ఒకరినొకరు విమర్శించుకుంటే అర్థం ఉంటుందని తెలిపారు.



# తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు రవాణా శాఖ (ఆర్టీఏ) కార్యాలయాల్లో గురువారం ఉదయం నుంచి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ నగరంతో పాటు పెద్దపల్లి తదితర జిల్లాల్లోని ఆర్టీఏ కార్యాలయాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరుగుతుండటంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని కీలక ప్రాంతాలైన ఉప్పల్, తిరుమలగిరి, మన్నెగూడ ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. హైదరాబాద్ ఏసీబీ డీఎస్పీ శ్రీధర్, రంగారెడ్డి జిల్లా డీఎస్పీ ఆనంద్‌ల పర్యవేక్షణలో అధికారులు కార్యాలయాల్లోని రికార్డులను, కీలక పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఇద్దరు క్లర్క్‌లతో పాటు కార్యాలయం వద్ద తిష్టవేసిన 10 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. కార్యాలయం తలుపులు మూసివేసి, తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఇద్దరు క్లర్క్‌లతో పాటు కార్యాలయం వద్ద తిష్టవేసిన 10 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. కార్యాలయం తలుపులు మూసివేసి, బయటి వ్యక్తుల ప్రవేశాన్ని నిలిపివేసి అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. అదేవిధంగా, ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయంలో కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి, సుమారు 10 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణ బాధ్యత మంత్రి సీతక్క తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదనేది అందరూ మాట్లాడుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌పై, 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన పీసా చట్టంపై, 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్ఆర్ఏ, 1/70 చట్టాన్ని సీతక్క మరచిపోయిందా.. అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఆదివాసీలు, భారత రాజ్యాంగం గురించి పదే పదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవులు కొన్ని వేల సంవత్సరాలుగా ఈ దేశ సందపను కాపాడుతున్న ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలను కాపాడుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరువు నష్టం కేసు విచారణ వాయిదా

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రకటించింది. గత లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డి బీజేపీ పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వాసం వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధుల కోర్టులో క్రిమినల్ డిఫమేషన్ కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో, కింది కోర్టులో తనపై నమోదైన కేసును రద్దు చేయాలని అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరపు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రసంగించారని, అది కేవలం రాజకీయపరమైన ప్రసంగం మాత్రమేనని కోర్టుకు తెలిపారు. ఈ వ్యాఖ్యలను వ్యక్తిగత దూషణగా పరిగణించరాదని, అందువల్ల ఈ కేసును కొట్టివేయాలని అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేసింది.గత లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డి బీజేపీ పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వాసం వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధుల కోర్టులో క్రిమినల్ డిఫమేషన్ కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో, కింది కోర్టులో తనపై నమోదైన కేసును రద్దు చేయాలని అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

# రైలు పట్టాలపై కారు నడిపిన యువతి

(మొదటి పేజీ తరువాయి)




రైలు పట్టాలపై వేగంగా దూసుకెళ్తున్న కారును గమనించిన రైల్వే సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆమెను ఆపేందుకు ప్రయత్నించారు. అయితే, యువతి వారిని ఏమాత్రం లెక్కచేయకుండా కారును ముందుకు పోనిచ్చింది. కొంత దూరం వెళ్లాక, నాగులపల్లి వద్ద కొందరు స్థానికులు ఆమె కారును అడ్డుకోగలిగారు. దీంతో ఆగ్రహానికి గురైన యువతి తన వద్ద ఉన్న చాకును తీసి వారిని బెదిరించినట్లు సమాచారం. ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. యువతిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమె మద్యం మత్తులో ఉండి ఈ చర్యకు పాల్పడిరదా? అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన కారణంగా బెంగళూరు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న పలు రైళ్లను అధికారులు మార్గమధ్యంలోనే నిలిపివేయాల్సి వచ్చింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గంటల తరబడి రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. యువతిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

# హైదరాబాద్‌లో దంపతుల వెర్రి చేష్టల కుబాగోతం

(మొదటి పేజీ తరువాయి)

వీడియోలు చిత్రీకరిస్తున్న కెమెరాతో పాటు సామాగ్రిని స్వాధీనం చేసుకుని అంబర్‌పేట పోలీసులకు ఇద్దరినీ అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అతను గతంలో రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా పనిచేసేవాడు. ఇప్పుడు అందులో పెద్దగా డబ్బులు రాకపోవడంతో ఈ పాడు వ్యవహారానికి తెరలేపాడు. నాలుగు నెలల నుంచి తన భార్య తో గడుపుతున్న ప్రైవేట్ వీడియోలను కెమెరాలో చిత్రీకరించి వాటిని ఆన్లైన్లో వీక్షించే వినియోగదారులకు పేమెంట్ చెల్లిస్తేనే చూసే విధంగా వ్యాపారం మొదలుటపెట్టాడు. ఇన్‌స్ట్రాగ్రామ్ పేజీలో లైవ్ స్ట్రీమింగ్‌ని సైతం ఏర్పాటు చేశారు. తమ వీడియోలను లైవ్‌స్ట్రీమింగ్ చూడాలి అనుకునే వారు 2000 రూపాయలు చెల్లించాల్సిందిగా నిబంధన పెట్టి నాలుగు నెలలుగా ప్రతిరోజు ఈ తరహా వీడియోలు పోస్ట్ చేస్తున్నాడు. అయితే ఇది సాధారణ వీక్షకులు చూసేందుకు వీలు లేకుండా కేవలం ఎవరైతే డబ్బులు చెల్లిస్తారో వారు మాత్రమే ఈ వీడియోలను చూసే విధంగా ఏర్పాటు చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. కొడుకు బీటెక్ చదువుతుండగా.. కుమార్తె ఇంటర్ చదువుతున్నట్లు తెలిపారు. అయితే తమ తల్లిదండ్రులు చేస్తున్న ఈ బాగోతం పిల్లలకు తెలియదు అని పోలీసులు చెబుతున్నారు. వీరు చేస్తున్న వీడియోల బాగోతం స్థానిక వ్యక్తుల ద్వారా టాస్క్ ఫోర్స్ వారికి తెలియడంతో రంగంలోకి దిగి నిందితులను అదుపులోకి తీసుకుని అంబర్‌పేట్ పోలీసులకు అప్పగించారు.



## కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుంది

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్ పోరాడి తెలంగాణ సాధించారు కాబట్టే ఈ రోజు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వడంతోపాటు పింఛన్ల పెంపు హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ బుధవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆబిడ్స్ జనరల్ పోస్టాఫీస్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీకి పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, ఏపీ సీఎం చంద్రబాబునాయుడును పిలిచి ప్రజా భవన్‌లో బిర్యానీ పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చిందే రేవంత్‌రెడ్డి అన్నారు. 2016లో పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు అనే ప్రస్తావనే లేదన్నారు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు మహేందర్, సంపత్‌గౌడ్, రూప్‌సింగ్, అర్చనా సేనాపతి, లలిత యాదవ్, శోభ తదితరులు పాల్గొన్నారు.



## ఐఅండ్ పిఆర్ కమిషనర్ ప్రియాంకను కలిసిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

రాష్ట్ర ఐ అండ్ పి ఆర్ కమిషనర్ ప్రియాంకను ఈరోజు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వెంకట్ నాయక్ ఆమెను శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యకలాపాలు, గిరిజన జర్నలిస్టుల సమస్యలు, వారిని ఎదుర్కొంటున్న సవాళ్లు వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి భానోత్ భాస్కర్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ లక్ష్మన్ నాయక్, లావుడియా రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# గత పాలకులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారు

- స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మాకు కన్నతల్లి లాంటిది
- రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘనపూర్ ను మరింత అభివృద్ధి చేస్తాం
- స్టేషన్ ఘనపూర్ లో లెదర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తా
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి
- ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో 16 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు.

అనంతరం చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి 10 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న రెడ్డి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..... గత పాలకులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. వారి నిర్లక్ష్యం వల్లే ఇన్ని రోజులు నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. 800 కోట్ల నిధుల తో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలియజేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఐదు గ్రామాలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరయ్యాయి అని తెలియజేశారు. చిన్న పెండ్యాల గ్రామంలో జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతోపాటు, జనగామ నుండి కరుణాపురం వరకు సర్వీస్ రోడ్డు పూర్తి చేయాలని తాను స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి కోరడంతో ఆ పనులకు మంజూరు రావడం జరిగింది అని తెలియజేశారు. జాతీయ రహదారి పైన ప్రమాదాలను అరికట్టి, ప్రజలకు మెరుగైన సేవలను అందుబాటులో తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం తమకు కన్నతల్లి లాంటిదని, రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘనపూర్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. దేవునూర్ గుట్టలను ఏకో టూరిజం పార్క్ గా అభివృద్ధి చేయడంతో పాటు స్టేషన్ ఘనపూర్ లో లెదర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపీ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా దేశ చరిత్రలోనే నిలిచిపోయిందని అన్నారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కొనియాడారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులపై ఉన్న చిత్తశుద్ధితో పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు, రైతులు పండించిన సన్నధాన్యం క్వింటాకు 500 రూపాయల బోనస్ ను అందించింది తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను ఎకరాకు 6 వేలకు పెంచుతూ, 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రికార్డు నెలకొల్పిందన్నారు. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ రాష్ట్ర వనరులను దోచుకుని భూకబ్జాలకు పాల్పడిందని విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని విర్రవీగిన వారు ఈరోజు కాలేశ్వరం, ఫార్ములా ఈరేస్ కెసుల్లో ఈసీబీ, ఈడీ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అన్నిరకాలుగా దోచుకుతిని అప్పులపాలు చేసిన వాళ్లే ఈరోజు నోరు నెత్తిన పెట్టుకొని మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు.

మల్కాపురం గ్రామంలో లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ను అందజేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న 10 రోజుల్లో అదనంగా మరో 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రావడానికి రైతులను మోసం చేసింది

- వచ్చిన తర్వాత ఇబ్బందులు పెడుతుంది.
- విలేకరుల సమావేశంలో మాట్లాడిన లింగాల, కొండబాల.

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి రైతులను పేదలను మహిళలను మోసం చేసిందని అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ మోసపూరితం మాటలతో ఇబ్బందులు పెడుతుందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో గురుజాల హనుమంతరావు నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా గోబెల్స్ ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం రాజీవ్ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టి, ఏ ఒక్కరికి పథకాన్ని మంజూరు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ముడి పెడుతున్నారని విమర్శించారు. మహిళలకు రూ. 2500 వందలు పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం, రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. రైతులకు తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద ఇచ్చామని సంబరాలు చేసుకోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో దళితుల కుటుంబాల అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షలు ఉపాధి కల్పన కోసం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రూ. 12 లక్షలు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవాళ్ళకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసం మోసం చేస్తుందన్నారు.

మాజీ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్, మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఈరోజు వరకు కూడా 45 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఆనాడు రేవంత్ రెడ్డి బ్యాంకులో రెండు లక్షల వరకు రుణాలు తెచ్చుకోండి మా ప్రభుత్వం రాగానే మాఫీ చేస్తామని అబద్ధాలు చెప్పి ఇప్పుడు 2 లక్షల లోపు రుణాలు మాత్రమే రుణమాఫీ చేస్తామని చెప్పడం మోసం చేయడం కాదా అన్నారు. అంతేకాకుండా రైతులకు కేసీఆర్ ఎకరాకు పదివేల రూపాయలు పంటల పెట్టుబడి కోసం రైతుబంధు పథకాన్ని అమలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎకరాకు 15000 రూపాయలు ఇస్తామని చెప్పి 12000 కే కుదించారు అన్నారు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు అందవలసిన రైతు భరోసా ను రెండు సీజన్లకు ఎగ్గొట్టిందని, ఒకసారి కేవలం మూడున్నర ఎకరాల రైతులకు మాత్రమే రైతు భరోసా చెల్లించిందన్నారు. కుంట భూమి ఉండి రైతు మృతి చెందితే ఆ కుటుంబానికి రూ. ఐదు లక్షలు బీమా చెల్లించిందన్నారు. ప్రభుత్వంలో ఎంత మంది చనిపోయిన బీమా చెల్లించడానికి కూడా అభ్యంతరాలు వ్యక్తం చేయడం దారుణమన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానాలను మరిచింది మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను తోడ్పాటు అందించామని సంబరాలు చేసుకుంటున్నారా... మోసాలు చేశామని సంబరాలు చేసుకుంటున్నారా అన్న విషయంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మంకెన రమేష్, మాజీ ఎంపీపీ మునుగోడు రత్నాకర్, గురజాల హనుమంతరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, వంకాయలపాటి సత్యనారాయణ, గురుజాల కృష్ణయ్య, పువ్వాల వెంకటేశ్వర్లు, ఎండపల్లి జనార్ధన్ రావు, తాతా ప్రసాద్,కొల్లి బాబురావు, సామినేని అప్పారావు, బొగ్గరపు రాంబాబు, రాచబంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను విడుదల చేయాలి



- డీఎస్ఎఫ్ఐ డిమాండ్

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను తక్షణమే విడుదల చేయాలంటూ ఐటిడిఎ పీఓకు డీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర్ వెంకట్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన శాఖ ద్వారా "బెస్ట్ అవైలబుల్ స్కీం" కింద ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరానికిగాను రూ.1.25 కోట్లు, 2023-24 సంవత్సరానికి రూ.1.50 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే ఎస్సీ శాఖలో 2022-23 సంవత్సరానికి రూ.80 లక్షలు, 2023-24 సంవత్సరానికి రూ.60 లక్షల బిల్లులు ఇంకా చెల్లించాల్సి ఉందని వెల్లడించారు. ఇంతమంది పేద విద్యార్థుల పేరుతో పాఠశాలలు సాయం కోరినప్పటికీ, నిధుల విడుదల ఆలస్యం కావడంతో తల్లిదండ్రులు, ప్రైవేటు యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రకటిస్తూనే, అటువంటి కుటుంబాలపై భారం మోపుతున్న తీరు నిరాశ కలిగిస్తోందన్నారు. అందువల్ల విద్యా హక్కును కాపాడాలంటే ఈ నిధులను వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రం కార్యక్రమంలో గర్ల్స్ కన్వీనర్ కళ్యాణి, వంశీ, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తిహక్కులు నాయి బ్రాహ్మణులకే కేటాయించాలి

- కార్పొరేట్ సెలూన్ షాపులను వెంటనే తొలగించాలి
- నాయి బ్రాహ్మలను షెడ్యూల్ కులాల్లో చేర్చాలి
- నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజాసేవలో భాగంగా అనాదిగా సమాజంలో కుల వృత్తిని కాపాడుకుంటూ వస్తున్నటువంటి నాయి బ్రాహ్మణులకే తమ కులవృత్తి హక్కులు చెందేవిధంగా సహకరించాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ఆధ్వర్యంలో గురువారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఖమ్మం వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈటెల్ రాజేందర్ మాట్లాడుతూ... కులవృత్తుల వారికి ఎల్లప్పుడూ బిజెపి తన సహకారం అందిస్తుందని, కులవృత్తులను కొల్లగొట్టే కార్పొరేట్ సెలూన్ లకు తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకమేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా కులవృత్తులు చేతివృత్తులపై ఆధారపడిన వారికి తమ పార్టీ అండగా ఉంటుందని, కులవృత్తులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసే కార్పొరేట్ సెలూన్ లకు తాము వ్యతిరేకమన్నారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులను షెడ్యూల్ కులాలలో చేర్చాలని, పేటెట్ హక్కు కల్పించాలని, జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణులకు భావన నిర్మాణం కోసం ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని, కులవృత్తుల రక్షణకు ప్రత్యేక జీవో తీసి వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో సమస్యల వెల్లువ

- ప్రభుత్వం పాఠశాలలో పలు సమస్యలపై విద్యార్థులు ఫిర్యాదు

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు వనపర్తి జిల్లా టిఆర్ఎస్వి నాయకులు పాఠశాలల సమస్యలపై సందర్శించి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గురువారం పెద్దమందడి మండల కేంద్రంలోని బలిజపల్లి, జంగమ్మయిపల్లి, గ్రామల్లో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అలాగే, ఖిల్లా ఘనపూర్ హై స్కూల్ ప్రైమర్ స్కూల్, గర్ల్స్ హై స్కూల్.సోలిపూర్ హైస్కూల్,మానాజిపేట హై స్కూల్ లను సందర్శించి,అక్కడ ఉన్నటువంటి విద్యార్థులను ప్రభుత్వం నుండి దుస్తువులు,పాఠ్య పుస్తకాలు సరిగ్గా అందుతున్నాయో లేదో, మరియు మధ్యాహ్నం భోజనం గురించి పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొన్ని స్కూళ్లలో చేర్స్ అందుబాటులో లేవని, సైన్స్ ల్యాబ్ లో సరైన పరికరాలు అందుబాటులో లేవని, మరియు ఘనపురం స్కూల్లో మ్యాస్ టీచర్ అందుబాటులో లేరని విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో నిర్మాణంలో ఉన్నటువంటి తరగతి గదులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని అన్నారు. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్ ను పరిశీలించడం జరిగింది. పాఠశాలను సందర్శించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, లక్ష్మణ్ గౌడ్, శివప్రసాద్ గౌడ్ నావాజ్ షరీఫ్, పోలిశెట్టి ప్రతాప్ తదితరులు ఉన్నారు.



# మాదిగల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

- ఈదుమూడికి మాదిగలు తరలిరావాలి
- -తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ.

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

31 ఏళ్ల మాదిగల పోరాటం, అమరుల త్యాగ ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ జరిగిందని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ అన్నారు. గురువారం హైదరాబాదులోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడి లో తలపెట్టిన సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇటీవల ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు అనుకూల నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ విజయాన్ని అమరులకు అంకితం ఇవ్వడమే నిజమైన నివాళి అన్నారు. 31 ఏళ్ల ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు మరువలేనివని కొనియాడారు. అమరులను స్మరించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని మాదిగలు, అనుబంధ కులాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల హక్కుల సాధన కోసం మూడు దశాబ్దాలుగా మోగిన మాదిగ దండోరా ఇకపై కులం రద్దు కోసం మాదిగలు దండోరా ముగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నో సామాజిక ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన దండోరా ఉద్యమమే భవిష్యత్తులో కూడా కులం రద్దు కోసం దండోరా మోగించి పీడిత కులాలకు దిక్సూచిగా నిలవాలని సూచించారు. ఆయన వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్, రాష్ట్ర కార్యదర్శులు అంకగళ్ల కరుణాకర్, సుక్క అశోక్ ఉన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఆదర్శ కమ్యూనిస్టు పెరిక ప్రభాకర్

◆ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు భాగం హేమంతరావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



బ్రతికినంతకాలం ఎత్తిన ఎర్రజెండా చేతపట్టిన పెరిక ప్రభాకర్ ఆదర్శ కమ్యూనిస్టు గా బ్రతికాడని సీపీఐ జాతియ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు.నేరడ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు పెరిక ప్రభాకర్ సంస్మరణ సభ గురువారం శాఖ కార్యాదర్శి షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ నేరడ అభివృద్ధిలో ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజాసమస్యలే ఎజెండాగా పనిచేసేవాడన్నారు.ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు. దూసరి కుటుంబానికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు.పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా, మండలకార్యవర్గ సభ్యులుగా. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా, జనసేవాదళ్ సభ్యుడిగా పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రభాకర్ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అంతకు ముందు ప్రభాకర్ స్మారక స్తూపాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి , కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, పగిడిపల్లి ఏసు, దూసరి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, నాయకులు కొల్లి సీతయ్య, అబ్బూరి మహేష్, కొల్లి రవి, వేముల జానకిరామయ్య, అవులూరి రామిరెడ్డి, నీరుడు గోవిందరావు, ఆవుల పుల్లారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, మంకెన నాగేశ్వరరావు, చెవుల తిరుపతి రావు సీపీఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, గ్రామ శాఖ సభ్యులు మట్టా రవి, గోగుల ఆది, బాబి, శంకర్ రావు, గునుగుంట్ల వెంకన్న, గోగుల వెంకన్న, వెంకటేష్, రాగం లింగబాబు, బత్తుల రాధాకృష్ణ, గోగుల వెంకట్రావు, నాగరాజు సుమన్ టివి భక్తీ లైఫ్ స్టైల్ సిఈవో దూసరి నేతాజీ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ గ్లోబల్ హై స్కూల్ లో మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సు...

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



శ్రీ గ్లోబల్ హై స్కూల్ నాగులవంచలో స్కోప్ ఆర్డి మై ఛాయినెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే. సుజాత మాట్లాడుతూ ఆడపిల్లలు సోషల్ మీడియాకు సంబంధించిన విషయాలలో ఎలా ఉండాలి. బాల్యవివాహాలు చేసుకుంటే ఎలాంటి సమస్యలను ఎదుర్కోవాలి. బాలల హక్కులను ఏ విధంగా ఉపయోగించుకోవాలి బాలికలను ఏ విధంగా సంరక్షించుకోవాలి మరియు బాలికలకు సమస్య వస్తే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయమని (18004198588)ఈ యొక్క అవగాహన సదస్సులో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలైన సుజాత ,చంద్రకళ మరియు ఈ స్కోప్ వాలంటీర్. శ్రీనివాస్ మరియు చింతకాని ఎస్సై నాగుల మీరా పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల దివాకర్ రెడ్డి ,వాహిని రెడ్డి ,తిరుపతిరెడ్డి, సుధాకర్ రెడ్డి మరియు పాఠశాల ప్రిన్సిపల్ తన్నీరు రామారావు ,వైస్ ప్రిన్సిపల్ చాపలమడుగు తిరుపతిరావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి వ్యక్తి జీవితంలో విద్య ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది

◆ 2విద్యార్థులు చదువులపై దృష్టి సారించాలి
◆ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు పంపిణీ
◆ స్నేహ ఫౌండేషన్ అడ్డాకల్ బ్రాంచ్ మేనేజర్ రామేశ్వర్ రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రతి వ్యక్తి జీవితంలో విద్య ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు చదువులపై దృష్టి సారించాలని స్నేహ ఫౌండేషన్ అడ్డాకుల బ్రాంచ్ మేనేజర్ రామేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దమందడి మండలం వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు స్నేహ ఫౌండేషన్ సౌజన్యంతో రామేశ్వర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం స్నేహ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు అందజేస్తూ.. పాఠశాల విద్యను ప్రోత్సహించడానికి స్నేహ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మరింత ప్రోత్సాహం కల్పించి పాఠశాల విద్యను స్నేహం ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తే చదువులపై దృష్టి సాధించి, మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ చేయూతనివ్వడం పట్ల గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు స్నేహ ఫౌండేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, మల్లికార్జున్, శ్రీను సాగర్, కొండన్న గ్రామస్తులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణం విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.












# ఇన్సూరెన్స్ షోరూంల సిండికేట్ దందా

◆ మోసపోయిన వాహనదారుడు
◆ ఖమ్మం గీతా షోరూం నిర్వాకంతో లబో దిబో మంటున్న బాధితులు
◆ విలేకరుల సమావేశంలో న్యాయం చేయాలని బాధితుడు కొప్పెర వెంకటేశ్వర్లు వేడుకుంటున్నాడు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ ద్వారా ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుందని వాహనం కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ ఆయా వాహనాల పేరు మీద ఇన్సూరెన్స్ చేయించుకోవడం ఆనవాయితీ. కానీ వాహనం కొనుగోలు చేసిన షోరూం ఇన్సూరెన్స్ కంపెనీ సిండికేట్ అయి వాహనదారులను మోసం చేస్తే వారి బాధ వర్ణనాతీతం. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వల్లపురం రావిచెట్టు గ్రామానిచెంది వ్యవసాయ కూలీ చేసుకునే కొప్పెర వెంకటేశ్వర్లు తన భార్య పేరు మీద టాటా మోటార్ కంపెనీకి చెందిన డీసీఎం వ్యాన్ ను ఖమ్మం నగరం శ్రీశ్రీ సర్కిల్లోని గీత షోరూంలో కొనుగోలు చేసి మూడు నెలల తర్వాత ప్రమాదం జరిగితే కొనుగోలు చేసిన షోరూం ఇన్సూరెన్స్ కంపెనీ సిండికేట్ అయి మోసం చేశాయని ఖమ్మం ప్రెస్ క్లబ్లో తన ఆవేదనను వ్యక్తం చేశాడు. గురువారం ఖమ్మం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొప్పెర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జూన్ 3, 2024న రూ.35 లక్షలకు ఖమ్మం లోని గీతా షో రూమ్ లో టాటా కంపెనీకి చెందిన డీసీఎం (టిజి 29టి0901) (మోడల్ 1916) ను రూ. 31.21 లక్షల ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ తో కొనుగోలు చేశానని తెలిపాడు. 3 నెలల అనంతరం ఆంధ్రప్రదేశ్ ఒంగోలు దగ్గర సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదం జరిగితే సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీకి సమాచారం ఇచ్చి, ఖమ్మం గీతా షోరూం మహమ్మద్ అబ్జల్ అలీ తెలియజేశాను అన్నారు. ఒంగోలులోని ఎంజి బ్రదర్స్ షోరూమ్ కు వాహనాన్ని తరలించి దానిని బాగు చేయుటకు గీత షోరూం అబ్దుల్ అలీ ద్వారా రూ 1.35 లక్షల రూపాయలు కట్టించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. 45 రోజులలో రిపేర్ చేయిస్తానని సుమారు పది నెలలు అక్కడే ఉంచుకొని ఇన్సూరెన్స్ డబ్బు క్లైమ్ చేసుకొని నన్ను ఇబ్బందులు గురి చేశారని వాపోయాడు. టాటా మోటార్ ని బంధనల ప్రకారం 90 రోజులో ఇవ్వాల్సిన బండిని ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారన్నారు. ఒంగోలు నుండి ఖమ్మం గీత షోరూం కు డిసియం ను తీసుకొస్తే డబ్బులు కడితే బాగు చేస్తా లేకుంటే తీసుకెళ్లమన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు రూ. 51,500లు కడుతున్నా కానీ ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, ఒంగోలు ఎంజి బ్రదర్స్ షోరూమ్, ఖమ్మం గీతా షోరూం సిండికేట్ అయ్యి తనకు తీవ్ర అన్యాయం చేశారని, మానసికంగా శారీరకంగా ఆర్థికంగా ఎంతో నష్టపోయానని తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. ఈ విలేకరుల సమావేశంలో భార్య వరలక్ష్మి నాగయ్య బుద్ధి వెంకన్న నరేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీలు నమ్మి ఓట్లేస్తే ప్రజలను నట్టేట ముంచారు

**అధికారంలోకి వచ్చిన తర్వాత అహంకారం పెరిగింది**
**-- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

వనపర్తి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమని భావించి పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో నాయకులు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన పలువురు కాంగ్రెస్ నాయకులు.ఘనపూర్ మండలం రుక్కన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ ఏం.రవినాయక్,నాయకులు కె.బాలు నాయక్,కె.రాములు నాయక్, పి.సంతు నాయక్,ఎం. రేఖ్యానాయక్ తదితరులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో వారి స్వగృహంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ..కాంగ్రెస్ పార్టీ రైతులకు,మహిళలకు,వృద్ధులకు,నిరుద్యోగులకు,మహిళలకు ఇచ్చిన హామీలు నమ్మి కె.సి.ఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలను రెట్టింపు చేసి ఇస్తామని చెబితే నమ్మి మోసపోయామని,కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అహర్నిశలు కృషి చేస్తే సంక్షేమ పథకాలు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు భీమా,బోనస్,మహిళకు 2500,వృద్ధులకు 4000 ఆసరా పింఛన్లు,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,ఉద్యోగాలు కల్పించడంలో ఘోరంగా విఫలం అయ్యిందని స్పష్టం చేశారు.అధికారంలోకి వచ్చిన తర్వాత అహంకారం పెరిగి పని చేసిన నాయకులను నిర్లక్ష్యం చేస్తుందని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసిన నేటికి ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల నిధులు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడ్డదని అందుకే కార్మికులకు,కర్షకులకు,రైతులకు,మహిళలకు,విద్యార్థుల, హరిజన,గిరిజన,బడుగు,బలహీన,మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన బి.ఆర్.యస్ పార్టీలో చేరుతున్నామని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వములో మా మండలాన్ని,గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు.ఈ కార్యక్రమములో మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్,పార్టీ అధ్యక్షులు రాళ్ళ.కృష్ణయ్య,మాజీ సర్పంచులు నార్య నాయక్,పిన్యా నాయక్,శ్రీను నాయక్, మన్యం గౌడ్,పెంకుల. ఆంజనేయులు,గోత్ర కృష్ణ,చిట్యాల.రాము పాల్గొన్నారు.







# సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ ఎన్నిక

**-సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీలో హనుమకొండ జిల్లాకు ప్రాధాన్యత**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ కీలక నియామకాలను ప్రకటించింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా నుంచి పలువురు నాయకులకు కీలక పదవులు లభించాయి. రాష్ట్ర ఉద్యోగ సేనకు ఉపాధ్యక్షులుగా డాక్టర్ బీ. వీరు నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ బాధ్యతలు స్వీకరించగా, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా ఆంగోత్ సుధాకర్ నాయక్ ఎంపికయ్యారు. అదే విధంగా, సేవాలాల్ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మూడ్ వీరన్న నాయక్ (పీహెచ్డీ రిజిస్టర్డ్ స్కాలర్ – ఎస్సార్ యూనివర్శిటీ), నునావత్ శంకర్ నాయక్ (అసిస్టెంట్ ప్రొఫెసర్) నియమితులయ్యారు.

ఈ నియామకాలను రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మోతిలాల్ నాయక్ అధికారికంగా ప్రకటించారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు భూక్య సిద్ధు నాయక్, రాజు నాయక్, కరెంట్ తిరుపతి నాయక్, బానోతు అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, అభిమానుల ఉత్సాహ భరిత హాజరుతో ఈ సభ విజయవంతంగా ముగిసింది.

# కడియం కావ్య అనే నేను..











## ఎంపీగా ప్రమాణం చేసి ఏడాది

- ప్రజా ఆశయాలకు ప్రాతినిధ్యం
- ప్రజాసేవా యాత్రలో దిగ్విజయంగా ఏడాది
- పార్లమెంట్ లో గళమెత్తిన యువ ఎంపి
- యువతకు ఆదర్శంగా యువ ఎంపి
- తండ్రి తగ్గ తనయగా కడియం కావ్య



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

డా. కడియం కావ్య, వరంగల్ లోక్‌సభ ఎంపీగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తూ, పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రతిధ్వనించే నాయకురాలిగా ఆమె తన స్థానాన్ని బలంగా నిలబెట్టుకున్నారు.

వరంగల్ నుంచి ఎంపీగా డాక్టర్ కడియం కావ్య ఎన్నికై పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేసి నేటితో ఒక సంవత్సరం కాలం పూర్తయింది. ఈ ఒక్క ఏడాది కాలంలో ఆమె చేసిన సామాజిక, మౌలిక, పార్లమెంటరీ స్థాయిలోని కార్యకలాపాలు, ప్రజలతో సాన్నిహితంగా మమేకమవుతూ అభివృద్ధికి నడుం బిగించిన విధానం ప్రత్యేకంగా నిలిచాయి.

### పార్లమెంటులో గళమెత్తిన యువ ఎంపి

పార్లమెంట్ వేదికగా వరంగల్ ప్రజల తరపున పలు మార్లు ప్రశ్నలు లేవనెత్తిన కడియం కావ్య, ముఖ్యంగా వరంగల్‌కు ఎయిమ్స్ స్థాపన, కేంద్ర విశ్వవిద్యాలయ హోదా, రైల్వే అభివృద్ధి, వాటర్ గ్రిడ్ విస్తరణ, కేంద్ర నిధుల పెంపు వంటి అంశాలపై గట్టిగా మాట్లాడారు. రాష్ట్రానికి అన్యాయంగా జరిగే ప్రతీ విషయాన్నీ కేంద్రానికి నిలదీసే ధైర్యం ఆమెలో కనిపించింది.

డా. కడియం కావ్య, వరంగల్ లోక్‌సభ ఎంపీగా, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. ఆమె నాయకత్వంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయి

### మామునూర్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కృషి ..

వరంగల్‌లో మామునూర్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను డా. కావ్య కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా పలుమార్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసి విమానాశ్రయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటు, వరంగల్ ఆర్థికాభివృద్ధికి ఊతం ఇస్తుంది. ఈ విషయంలో కేంద్రంతో సమన్వయం చేస్తూ, ప్రాజెక్టు పురోగతికి ఆమె కృషి చేస్తున్నారు.





### కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ విస్తరణ

కాజీపేటలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విస్తరణ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖతో ఆమె చర్చలు జరిపి, నిధుల కేటాయింపు మరియు పనుల వేగవంతం కోసం నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

### సీ.జీ.హెచ్.ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు

సమగ్ర ఆరోగ్య భీమా పథకం (సీ.జీ.హెచ్.ఎస్) కింద వరంగల్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా స్థానికులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు డా. కావ్య కృషి చేస్తున్నారు. ఈ సెంటర్ ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

### వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ

వరంగల్ మరియు కాజీపేట రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులను వేగవంతం చేయడానికి ఆమె పార్లమెంటులో ప్రశ్నలు సంధించి, కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నుండి నిధుల కేటాయింపును నిర్ధారించేందుకు కృషి చేశారు. ఈ పనులు పూర్తయితే, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి.

### ఫాతిమా నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు వేగవంతం

వరంగల్‌లో ఫాతిమా నగర్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి డా. కావ్య స్థానిక అధికారులతో సమన్వయం చేస్తున్నారు. ఈ ఫ్లై ఓవర్ రోడ్డు రద్దీని తగ్గించి, రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు

ఎంపీ లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ స్కీమ్ నిధులను ఉపయోగించి, వరంగల్ నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ, తాగునీటి సౌకర్యాలు, విద్యా మరియు ఆరోగ్య సంస్థల అభివృద్ధి వంటి అనేక పనులను చేపట్టారు. ఈ నిధుల సద్వినియోగంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయి.



### పార్లమెంటులో వరంగల్ సమస్యల ప్రస్తావన

డా. కావ్య పార్లమెంటులో వరంగల్ నియోజకవర్గ సమస్యలను బలంగా లేవనెత్తారు. విశ్వవిద్యాలయ హోదా, రైల్వే మరియు జాతీయ రహదారి విస్తరణ, కేంద్ర ప్రాజెక్టుల స్థితిగతులపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించేలా కృషి చేశారు. ఆమె నిపుణమైన వాదనలు ప్రజల ఆకాంక్షలకు గొంతుకగా నిలిచాయి.

ప్రజలతో సన్నిహిత సంబంధం: డా. కావ్య గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటనలు, ప్రజలతో నేరుగా సమావేశాలు నిర్వహిస్తూ వారి సమస్యలను అర్థం చేసుకుని, వాటిని పరిష్కరించేందుకు చురుకైన చర్యలు తీసుకుంటున్నారు. ఆమె తండ్రి కడియం శ్రీహరి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, తనదైన శైలితో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

### పార్లమెంట్ లో యువ ఎంపీ గళం

ఒక సంవత్సర కాలంలో డా. కడియం కావ్య వరంగల్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంది. మామునూర్ ఎయిర్‌పోర్ట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, ఫాతిమా నగర్ ఫ్లై ఓవర్ వంటి ప్రాజెక్టులతో పాటు, ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ఆమె నిబద్ధతకు నిదర్శనం. వచ్చే రోజుల్లో కూడా ఆమె ఈ దిశగా మరింత పటిష్టంగా పనిచేస్తూ, వరంగల్ గళాన్ని పార్లమెంటులో వినిపిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

### జాతీయ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలికలు

డా. కడియం కావ్య, వరంగల్ లోక్‌సభ ఎంపీగా, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి 163 పై 4 ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి చురుకైన కృషి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు స్థానిక ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యాన్ని అందించడంతో పాటు, రహదారి దాటడంలో సమస్యలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

ఆమె కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి, ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయించినట్లు తెలుస్తోంది. ఈ చర్య ఆమె నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిబద్ధతను చాటుతుంది. త్వరలోనే ఈ బ్రిడ్జిల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి, ఇది స్థానికులకు గణనీయమైన ప్రయోజనాన్ని చేకూర్చనుంది.



### ఆదర్శనీయం యువ ఎంపి రాజకీయ ప్రయాణం

ఈ ఒక్క సంవత్సరం కాలంలో ప్రజల మధ్య గడిపిన అనుభవం, పార్లమెంటులో వినిపించిన గళం, అభివృద్ధి పట్ల చూపిన కృషి అన్ని కలిపి ఎంపి డా. కడియం కావ్యను ఒక విజ్ఞానంతో కూడిన ప్రజానేతగా తీర్చిదిద్దాయి. పార్లమెంటులో ప్రజాస్వరాన్ని ప్రతిబింబిస్తూ, నియోజకవర్గంలో అభివృద్ధిని ముందుకు నడిపించే దిశగా ఆమె చేస్తున్న ప్రయత్నాలు రాబోయే రోజుల్లో మరింత ఫలవంతమవుతాయని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. ప్రజల విశ్వాసాన్ని అర్హతతో సాదించిన నాయకురాలిగా ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



# ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారు

- **గ్రామాలలో తిరుగుతూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపాటు**
- **కొత్త కాపు రామకృష్ణారెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ వనపర్తి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి నెరవేరుస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి విమర్శించారు. గురువారం మండలం వెల్టూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు పర్యటిస్తూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి గ్రామంలో ప్రచారం చేయాలని వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు రైతు భరోసా డబ్బులు జమ, దరఖాస్తుదారుల కంటే ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి సీఎం గా అయిన తర్వాత, అనేక సంక్షేమ పథకాలు చేపట్టినట్లు తెలిపారు. రైతుల రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహాలకి ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దీమా వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ టి.రఘుప్రసాద్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో, ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని, ఎవరికి ఏ కష్టం నష్టం వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏమైనా అవసరం ఉంటే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని అన్నారు. గ్రామ అధ్యక్షులు జి.ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలని ఉంది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మాజీ ఎంపిటిసి రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ... రైతుల వ్యవసాయ పనులకు తొలకరి కి ముందుగానే రైతు భరోసాను 9 రోజులలో, 9 వేల కోట్ల రూ,, రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అని స్పష్టం. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదికగా, మంగళవారం విజయోత్సవ సభ నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల దగ్గర పడుతున్నాడంతో, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ వైస్ చైర్మన్ కె.రామకృష్ణ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. ప్రేమ్ సాగర్, సింగిల్ విండో డైరెక్టర్ రామకృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎన్.శివ శంకర్, మాజీ జడ్పీటీసీ. కొమ్ము వెంకట్ స్వామి, మాజీ ఎంపీటీసీ. రామ్ చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు, చింత కాయల వెంకటేష్, బోయిని రమేష్, రాధా కృష్ణ, సుదర్శన్ రెడ్డి, డిఎస్.మహేష్ ఐ.ఆంజనేయులు, టైలర్ రవి, శ్రీశైలం, రాఘవేందర్, వెంకటేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, జంగమయ్యపల్లి నరేంద్ర గౌడ్, పి.మల్లికార్జున్, అమ్మపల్లె బాలు, శసీ వర్ధున్ రెడ్డి, ఒడ్డె శేఖర్, వెంకటయ్య, దిండు రవి, కావలి రాజు, కుమ్మరి కొండన్న, బాజా శ్రీను, రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# దొండకాయ తింటే మతిమరుపు వస్తుందా..!

మనకి సాధారణంగా దొరికేటువంటి వాటిలో దొండకాయ కూడా ఒకటి.. రోజువారీగా వండుకొని కూరగాయలలో దొండకాయ ఫ్రై ని కూడా చాలామంది తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. అయితే మరి కొంతమంది వీటిని తినడానికి దూరంగా ఉంటారు. ఎందుకంటే మతిమరుపు వస్తుందని భ్రమలో చాలామంది ఉంటారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ విషయం వినిపిస్తూనే ఉంది.. కానీ దొండకాయ తింటే మతిమరుపు వస్తుందని విషయం మాత్రం ఎక్కడ ప్రూవ్ చేయలేకపోయారు.. అయితే మరికొన్ని అధ్యయనాలలో మాత్రం బెండకాయ తినడం వల్ల చాలా మైండ్ షార్ప్నెష్ గా మారుతుందని తెలివితేటలు కూడా పెరుగుతాయని వెల్లడిరచారు.దొండకాయ వల్ల ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే.. దొండకాయ మాగింది తిన్న.. పచ్చివి కూర చేసుకొని తిన్న పోషకాలు మాత్రం పుష్కలంగా లభిస్తాయి.. దొండకాయలలో ఉండేటువంటి మెగ్నీషియం ఐరన్ క్యాల్షియం పొటాష్, జింక్ ,ఫైబర్ ,ప్రోటీన్స్ వంటివి ఎక్కువగా లభిస్తాయి.. అందుకే ఈ దొండకాయలను వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే తినడం మంచిదని వైద్యులు కూడా తెలియజేస్తున్నారు. రక్తహీన సమస్యతో ఇబ్బంది పడేవారు ఈ దొండకాయని తినడం మంచిదని తెలియజేస్తున్నారు. ముఖ్యంగా దొండకాయ ఐరన్ లోపాన్ని సైతం తగ్గిస్తుందని రక్తహీనతను కూడా దూరం చేస్తుందని.. దొండకాయలలో ఉండే విటమిన్ -బీ నాడీ వ్యవస్థ మీద కూడా పనిచేస్తుందని తెలియజేస్తున్నారు.షుగర్ పేషెంట్లు కూడా దొండకాయను తమ డైట్లో చేసుకొని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రించవచ్చు. దొండకాయను తినడం వల్ల అందులో ఉండే ఫైబర్ కంటెంట్ వల్ల జీర్ణశక్తి కూడా మెరుగుపరిచేలా చేస్తుంది. మలబద్ధక సమస్యను సైతం నివారించడానికి కూడా ఇది చాలా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా మాగిన దొండకాయలను తినడం వల్ల రుచికి రుచి పోషకాలకు పోషకాలు కూడా అందుతాయి.. ముఖ్యంగా ఇందులో ఉండే గింజలు కూడా శరీరానికి చాలా ఉపయోగపడతాయి. అందుకే దొండకాయలు తినడం వల్ల ఎలాంటి మతిమరుపు రాదని చెప్పవచ్చు

# రెడ్ బనానా బెనిఫిట్స్ తెలిస్తే వదలరు..!



మనలో సాధారణంగా చాలామంది ఎక్కువగా అరటి పండ్లు అంటే గ్రీన్ లేదా ఎల్లో అరటి పండ్ల ను మాత్రమే చూసి ఉంటారు.. అయితే ఎర్రటి అరటి పండ్లు చాలా అరుదుగా చూస్తూ ఉంటాము.సాధారణ అరటి పండ్లలో కంటే ఇందులో ఎక్కువగా పోషకాలు ఉంటాయని నిపుణులు సైతం వెల్లడిస్తున్నారు.. మన దగ్గర ఎప్పుడు దొరికేటువంటి పండ్లతో పోలిస్తే ఇందులో విటమిన్స్ పోషకాలు కూడా చాలా ఎక్కువగానే ఉంటాయి. అరటి పండ్లు ఆరోగ్యానికి ఆరోగ్యం జీర్ణక్రియకు కూడా దివ్య ఔషధంగా పనిచేస్తాయని తెలుపుతున్నారు..ఎర్రటి అరటి పండ్లు అధికంగా ఫైబర్ కంటెంట్ ఉండడం వల్ల ఒకటి తిన్న కడుపు నిండినట్టుగా అనిపిస్తుంది దీంతో సులువుగా బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఎర్రటి అరటి పండ్లు పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది రక్తపోటును సైతం తగ్గించేస్తుంది.. అలాగే ఇందులో ఉండేటువంటి ఫైబర్ వల్ల ప్రేగు కదలికలు కూడా చాలా మెరుగుపడతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఎర్రటి అరటి పండ్లలలో కెరోటినాయిడ్స్ , డోపమైన్, విటమిన్ సి వంటివి పుష్కలంగా ఉండడం వల్ల ఇది క్యాన్సర్ గుండె జబ్బుల భారీ నుంచి చాలామందిని విముక్తి చేస్తుందట. వీటితోపాటు ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులను కూడా దూరం చేస్తుందట.ఎర్ర అరటిపండ్లలో బీటా కెరటిన్ చాలా సమృద్ధిగా ఉంటుంది.. రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.. అలాగే బ్యాక్టీరియా వైరస్ ఇతరత్రా హానికరమైన సూక్ష్మజీవులను కూడా మన శరీరంలో లేకుండా చేస్తుందట. సాధారణ అరటిపండ్లలో ఉండేటువంటి చక్కెర స్థాయిలు ఎర్రటి అరటి పండ్లలో చాలా తక్కువగా లభిస్తాయి. అందుకే షుగర్ పేషెంట్లు కూడా వీటిని తినవచ్చు. అలాగే ఎర్ర అరటి పండులో ఉండేటువంటి విటమిన్ ఏ వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.ఇందులో కెరోటి నాయిడ్స్ ఉండడంవల్ల.. చర్మం మీద ఏవైనా మచ్చలు వంటివి తొలగిపోతాయి. అందుకే చాలామంది ఈ ఎర్రటి అరటి పనులు కాస్త ధర ఎక్కువైన కొని తింటూ ఉంటారు.



# ఇంతకీ వేసవిలో గుడ్లు తినాలా, వద్దా..?

గుడ్లు మంచి పోషకాహారం. రోజూ గుడ్డును తినడం వల్ల మన శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. గుడ్డ పోషకాలు, ఖనిజాలు, విటమిన్లతో నిండిన బలవర్ధక ఆహారం. అలాంటి గుడ్డును ఎక్కువగా తింటే శరీరంలో వేడి పెరిగి పొట్టకు సంబంధించిన సమస్యలు వస్తాయని కూడా అంటుంటారు. అయితే, ఎండాకాలం వచ్చిందంటే గుడ్లు తినడం మానేయాలి అనుకుంటారు చాలా మంది. గుడ్డు శరీర ఉష్ణోగ్రతను పెంచుతుందని నమ్ముతారు. కాబట్టి, వేసవిలో గుడ్లు తినకూడదని చెబుతారు. కానీ, వేసవిలో గుడ్డు తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం..గుడ్డు తీసుకోవడం కారణంగా శరీరంలో వేడి పెరగదు. ఇందులోని సోడియం,.పొటాషియం, ఫాస్ఫరస్ వంటి ఎలక్ట్రోలైట్లు ఉన్నాయి. ఇవి ద్రవ సమతుల్యతను కాపాడుకోవడానికి కీలకమైనవి. వేడి వాతావరణంలో ఇవి తీసుకోవడం వల్ల వేడి పెరగదు. వేసవిలో గుడ్లు తీసుకోవడం వల్ల శరీరం పోషకాహార లోపంతో బాధపడకుండా ఉంటుంది. వాస్తవానికి, గుడ్లలోని విటమిన్ బి12 మరియు కోలిన్ మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అలాగే గుడ్లలో ఉండే ఐరన్, జింక్ శరీరంలోని రోగ నిరోధక శక్తిని పటిష్టం చేసి వేసవి వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. అల్పాహారంగా ఉడికించిన గుడ్డు తినండి. ఉడికించిన గుడ్డు సులభంగా జీర్ణమవుతుంది. ఆమ్లెట్ వేసుకోండి. కానీ తక్కువ నూనె వాడండి. మీరు కూరగాయలు, చీజ్ లేదా చికెన్ వంటి వాటిని యాడ్ చేసుకుని ఆమ్లెట్ వేసుకోవటం వల్ల మీ బ్రేక్‌ఫాస్ట్ మరింత పోషకమైనదిగా తయారు చేసుకోవచ్చు. మీరు తీసుకునే సలాడ్‌లో తరిగిన గుడ్లను వేసుకోవటం వల్ల ప్రోటీన్ పరిమాణం పెరుగుతుంది. రుచిగా మారుతుంది. అయితే, ఇక్కడ గుడ్లను బాగా ఉడికించాలి. లేదా బాగా ఫ్రై చెయ్యాలి.. పచ్చి గుడ్లను తినకూడదు. వాటిలో ఒకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. అది గుడ్డును విషపూరితంగా మార్చే అవకాశం ఉంది. వేసవిలో ఈ బ్యాక్టీరియా బాగా పెరుగుతుంది. అందువల్ల వేసవిలో గుడ్లు తక్కువగా తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# మీరు మొదటిసారి తల్లి అయ్యారా?



తల్లి కావడం చాలా అందమైన అనుభూతి. పిల్లల పెంపకం కోసం, అతని ప్రతి ఆనందం కోసం తల్లి చాలా చేస్తుంది. అయితే ఈ ప్రయాణం అంత సులభం కాదు. ప్రారంభంలో ఒక బిడ్డ పుట్టినప్పుడు ఇది తల్లికి చాలా సంతోషకరమైన సమయం.అయితే దీనితో పాటు వారిపై భారీ బాధ్యత కూడా వస్తుంది. పిల్లల పోషణకు చాలా బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఈ సమయంలో స్త్రీలలో అనేక రకాల శారీరక మార్పులు కూడా కనిపిస్తాయి. దీంతో వారు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. అటువంటి పరిస్థితిలో ఇవన్నీ వారి మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. చాలా సార్లు మహిళలు ప్రసవానంతర డిప్రెషన్‌కు గురవుతారు. మీరు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే చిన్న బాధ్యతను మరింత మెరుగ్గా నిర్వర్తించగలుగుతారు. అందు వల్ల మొదటిసారి తల్లి అయిన తర్వాత, మీరు మీ శారీరక, మానసిక ఆరోగ్యం రెండిరటినీ జాగ్రత్తగా చూసుకోవాలి. విశ్రాంతి, చికిత్సతో శరీర వ్యాధులు నయమవుతాయి. కానీ మీ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మీ ఇష్టం. ఈ సమయంలో మీరు ఈ విషయాలపై శ్రద్ధ వహించాలి.

మీ కోసం సమయం తీసుకోండి: బిడ్డను కన్న తరువాత అతనిని జాగ్రత్తగా చూసుకోవడం, అతని కోసం సమయం కేటాయించడం చాలా ముఖ్యం. అయితే రోజంతా మీ కోసం కొంత సమయాన్ని వెచ్చించండి. అందులో మీకు సంతోషాన్ని కలిగించే పనులను మీరు చేయవచ్చు.

మార్పును అంగీకరించండి: తల్లి అయిన తర్వాత మనం అనేక మార్పులకు లోనవుతారని, అందులో శారీరక మార్పులు కూడా ఉంటాయని మనందరికీ తెలుసు. మీరు ఈ మార్పులను ఎంత సంతోషంగా స్వీకరిస్తారో అది మీకు అంత మంచిది. అందువల్ల, మీ ఆలోచనను సానుకూలంగా ఉంచుకోండి. అలాగే మీ మనస్సులోకి ఎలాంటి ప్రతికూల ఆలోచనలు రానివ్వవద్దు. దీనితో పాటు, మీ జీవితంలో వచ్చే మార్పులను నెమ్మదిగా అంగీకరించండి.

విశ్రాంతి: అలాగే విశ్రాంతి కోసం కొంత సమయం కేటాయించండి. ఈ సమయంలో మీరు కూడా కొంత విశ్రాంతి తీసుకోవాలి. పిల్లలు నిద్రపోతున్నప్పుడు మీ పనిని పూర్తి చేయడం గురించి ఆలోచించకుండా, మీరు ఒక చిన్న కునుకు తీసుకుంటే మంచిది. ఈ కాలంలో మీ ఆహారంపై కూడా శ్రద్ధ వహించండి. ఈ సమయంలో మీరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటారు.

శారీరక శ్రమ ముఖ్యం: ఇది కాకుండా, మీ దినచర్యలో కొంత శారీరక శ్రమను చేర్చుకోండి. దీని ద్వారా మనం ఇంటి పనులు కాదు, యోగా మరియు వ్యాయామం. దీని సహాయంతో మీరు మీ మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కొన్ని నెలల తర్వాత మీరు సాయంత్రం మీ పిల్లలతో కలిసి నడకకు వెళితే, మీరు మంచి అనుభూతి చెందుతారు. ఇది కాకుండా, పెరుగుతున్న బరువును తగ్గించడంలో కూడా ఇది మీకు సహాయకరంగా ఉంటుంది.



# ముల్లంగి వల్ల అందమే కాదు ఆరోగ్యం కూడా..?

మనకు దొరికేటువంటి కాయగూరలలో పలు రకాల దివ్యమైన ఔషధా గుణాలు కూడా పుష్కలంగా ఉంటాయి.. ముఖ్యంగా ముల్లంగి కూడా ఒకటి.. ముల్లంగి తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ ఇందు వల్ల కలిగేటువంటి లాభాలు తెలిస్తే ఖచ్చితంగా తినకుండా ఉండరు.. కిడ్నీలోని రాళ్ళను సైతం తొలగించడానికి ఈ ముల్లంగి చాలా ఉపయోగపడుతుందని వైద్యుల పరిశోధనలో కూడా తెలియజేశారు. కడుపులో లైనింగ్ ను బలోపేతం చేసి పేగును రక్షించడానికి చాలా ఉపయోగపడుతుంది ముల్లంగి.. ముల్లంగిలో విటమిన్ సి అనేది చాలా పుష్కలంగా లభిస్తుంది. ఇది చర్మానికి చాలా ముఖ్యము. చర్మం ఆరోగ్యంగా ఉండడానికి ఇందులో ఉత్పత్తి అయ్యే కొల్లాజెన్ చర్మాన్ని మెరుగుపరుస్తుంది. ముల్లంగి తినడం వల్ల ఎముకలు ఇతరత్రా బంధన కణజాలాలను నిర్మించడానికి కూడా చాలా ఉపయోగపడుతుంది. ముల్లంగిలో ఎక్కువగా పొటాషియం వంటి పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటు సమతుల్యం కూడా చేయడంలో చాలా సహాయపడుతుందట. పొటాషియం ముల్లంగిలో ఎక్కువగా ఉండడం వల్ల రక్తపోటును సమర్థవంతంగా తగ్గిస్తుంది.ముల్లంగిని ఎన్నో రకాలుగా అయినా మనం తినవచ్చు.. ముల్లంగి ఫ్రై.. లేకపోతే సాంబార్లో అయినా వేసుకోవచ్చు ముల్లంగి ఊరుగాయను కూడా చేసుకోవచ్చు.. ముల్లంగిని ఖాళీ కడుపుతో తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండేటువంటి పీచు పదార్థాలు మలబద్ధక సమస్యను కూడా నివారిస్తాయి.. ముల్లంగిని వారంలో రెండు మూడు రోజులైనా తీసుకుంటే జీర్ణ వ్యవస్థ కూడా పూర్తిగా ఆరోగ్యంగా ఉంటుందట. ముల్లంగి ఆకులు కూడా జీర్ణక్రియ పైన ఎక్కువగా ప్రభావాన్ని చూపించేలా చేస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి ముల్లంగి ఉత్తమమైనది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణమయ్యే కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా కలిగి ఉంటుంది. చాలా తక్కువ క్యాలరీలు కూడా కలిగి ఉంటుంది. ముల్లంగి రసం లోకి కాస్త ఉప్పును కలిపి తాగడం వల్ల పైల్స్ సమస్యను కూడా దూరం చేస్తుందట. ఇవే కాకుండా అనేక రకాల ప్రయోజనాలు కూడా ముల్లంగిలో ఉన్నవి.

# సమ్మర్‌లో గ్రీన్ టీ తాగొచ్చా?

బరువు తగ్గడానికి వేసవిని ఉత్తమ సమయంగా పరిగణిస్తారు. ఎందుకంటే అధిక చెమట, కొవ్వు ఈ కాలంలో సులభంగా కరిగిపోతుంది. ఈ సీజన్‌లో తేలికైన ఆహారాన్ని తినాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునే వారు చాలా విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. బరువు తగ్గాలనుకునే వారు వ్యాయామంపైనే కాకుండా ఆహారంపై కూడా ఎక్కువ దృష్టి పెట్టాలి. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో ఒకటి గ్రీన్ టీ ముఖ్యమైనది. గ్రీన్ టీ జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే వేసవిలో దీన్ని రెగ్యులర్ గా తాగాలా.. వద్దా.. అనేది ప్రశ్న చాలా మందిలో ఉంటుంది. గ్రీన్ టీని నిరంతరంగా తాగితే లూజ్ మోషన్స్‌కు దారితీస్తుందని కొందరు భావిస్తారు. ఇక వేసవిలో గ్రీన్ టీని రోజూ తాగాలా.. వద్దా.. అని పదేపదే ఆలోచిస్తుంటారు.

గ్రీన్ టీ ప్రయోజనాలు: బరువు తగ్గాలనుకునే వారికే కాదు.. సాధారణ వ్యక్తులు కూడా గ్రీన్ టీ తాగడం వల్ల ఆరోగ్యంగా కనిపిస్తారు. పొట్టలోని కొవ్వును కరిగించడంలో గ్రీన్ టీ హితోధికంగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇది జీవక్రియను పెంచుతుంది. కడుపు అనారోగ్యకరంగా ఉంటే పలు రకాల వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. అయితే గ్రీన్ టీ తాగడం ద్వారా కడుపు ఎప్పటి కప్పడు శుభ్రంగా మారడం వల్ల, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

నిపుణులు ఏమంటున్నారంటే..: గురుగ్రామ్‌లోని నారాయణ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ మోహిని డోంగ్రే ఏం చెబుతున్నారంటే.. వేసవిలోనే కాదు ఏ సీజన్‌లోనైనా గ్రీన్ టీ తీసుకోవడం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు. అయితే వేసవిలో వేడి నుండి ఉపశమనం పొందడానికి గ్రీన్ టీ మంచి ఎంపిక. వాస్తవానికి, వేసవిలో మన శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీని కారణంగా డీహైడ్రేషన్ కూడా సంభవిస్తుంది. దీని వల్ల శరీరం త్వరగా అలసిపోతుంది. గ్రీన్ టీ తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, హైడ్రేట్ గా ఉంచడం సాధ్యమవుతుంది. తద్వారా శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేసుకోవచ్చు.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది: వేసవిలో జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలను నయం చేయడంలో కూడా గ్రీన్ టీ ఎంతో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. వేసవిలో రోజుకు గరిష్టంగా రెండు కప్పుల గ్రీన్ టీ తాగాలి. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత ఒక కప్పు గ్రీన్ టీ తాగవచ్చు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇక రెండవ కప్పు గ్రీన్ టీని సాయంత్రం లేదా రాత్రి ఎప్పుడైనా తీసుకోవచ్చు. గ్రీన్ టీని ఇంతకు మించి అధికంగా తీసుకోకూడదు. ఎందుకంటే ఇది మలబద్ధకం, అసిడిటీ వంటి అనేక సమస్యలను కలిగిస్తుంది.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ | తెలుగు దిన పత్రిక



# చిరంజీవి వీరాభిమాని నిరహార దీక్ష

సినీ అభిమానుల వ్యవహారం ఎప్పుడూ చర్చనీయాంశమే. అభిమానం ఎక్కువైనా, తమ హీరోపై ఎవరైనా నోరు జారినా ఆపై జరిగే చర్య ప్రతిచర్యలు ఓ రేంజ్‌లో ఉంటాయి. టాలీవుడ్‌లో సినీ అభిమానుల వ్యవహారం ఎప్పుడూ చర్చనీయాంశమే. అభిమానం ఎక్కువైనా, తమ హీరోపై ఎవరైనా నోరు జారినా ఆపై జరిగే చర్య ప్రతిచర్యలు ఓ రేంజ్‌లో ఉంటాయి. అయితే వీరితో పాటు చాలామంది తమ అభిమాన హీరోను జీవితంలో ఒక్కసారైనా కలవడానికి ఏళ్ల తరబడి కలలు కంటూ జీవించేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు చాలామంది తమ హీరోలను కలవడానికి వంద కిలోమీటర్లు పాదయాత్రలు, సైకిల్ యాత్రలు చేయడం చూశాం. మరి కొంతమంది రక్త దానాలు, ఇతర సేవా కార్యక్రమాలు చేస్తూ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు మనం చూడబోయే అభిమాని కథ కూడా అలాంటిదే. వివరాల్లోకి వెళితే.. మెగాస్టార్ చిరంజీవి దర్శనం కావాలంటూ ఓ వీరాభిమాని ఏకంగా నిరహారదీక్షకు దిగి సంచలనం సృష్టించాడు. ఇప్పుడీ వార్త వైరల్ గా మారింది. ఉమ్మడి అనంతపురం జిల్లా సోమందేపల్లి మండలం నల్లగొండ్రాయినిపల్లికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తి చిరంజీవికి నాలుగు దశాబ్దాలుగా వీరాభిమాని. దీంతో ఆయన తన అభిమాన హీరోని కలిసేందుకు అనేక మార్లు ప్రయత్నం చేసి కుదరక పోవడంతో విసుగెత్తి తన కోరికను చిరంజీవి వద్దకు చేర్చేందుకు నిరాహార దీక్షనే మార్గమని ఎంచుకున్నాడు. దీంతో.. ఈ విషయం కాస్తా సామాజిక మాధ్యమాల్లో హాల్‌చల్ అయింది. ఇదిలాఉంటే రామకృష్ణ తన అభిమాన హీరో చిరంజీవిని కలవాలనుకున్న కారణం తెలుసుకున్నాక ఆశ్చర్య పోవడం నెటిజన్ల వంతయింది. ఇంతకు ఆ కారణమేంటంటే రామకృష్ణ రెడీ చేసిన ఓ జానపద కథను చిరంజీవికి వినిపించాలని ప్రయత్నం చేస్తున్నాడు. ఎంతకీ ఫలితం దొరక్కపోవడంతో ఇక నిరహార దీక్షకు దిగినట్లుగా వెల్లడిరచాడు.







# కన్నప్ప ఈ మూవీ టీంకు ఏపీ గుడ్ న్యూస్

అనేక అవాంతరాలను దాటుకుని మంచు విష్ణు కన్నప్ప సినిమా ఎట్టకేలకు విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం అడ్వాన్స్ బుకింగ్స్ సైతం బుధవారం ప్రారంభమయ్యాయి. అయితే ఈ మూవీ టీంకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కన్నప్ప సినిమా టికెట్ రేట్ల పెంపునకు ప్రత్యేక అనుమతిని ఇచ్చింది. దీంతో మల్టీప్లెక్స్ మరియు సింగిల్ స్క్రీన్స్ లో రూ.50 వరకు పెరగనున్నాయి. పది రోజుల పాటు పెరిగిన రేట్లు చలామణిలో ఉండేలా వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హయ్యర్ క్లాస్ టికెట్లకు మాత్రమే ఈ రేట్ల పెంపు వర్తించనుంది. కింది క్లాస్ టికెట్ రేట్లు యధాతదంగానే ఉండనున్నాయి. దీంతో ఈ టికెట్ రేట్ల పెంపు అనంతరం సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధర ?206.50, మల్టీప్లెక్స్‌లలో ?236 కానున్నాయి. ఈ రేట్ల పెరుగుదల వల్ల కన్నప్ప మేకర్స్‌కు చాలా ఉపశమనం లభించనుంది. కాగా తెలుగు ఫిల్మ్ చాంబర్ ద్వారా టికెట్ ధరల పెంపు కోసం ఏపీ గవర్నమెంట్ కు మంచు విష్ణు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం స్పందించి రేట్ల పెంపుకు అనుమతినిస్తూ జీవో ఇచ్చింది.



# ఆ మాటలు నేను అనలేదు

### పెళ్లిళ్లపై తాను చేసినట్లుగా ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలను ఖండిరచిన ప్రియాంకా చోప్రా

అవి తాను చేయలేదని, సామాజిక మాధ్యమాల్లో ఎవరో సృష్టించారని వెల్లడి ప్రముఖ సినీ నటి ప్రియాంకా చోప్రా, పురుషులు ఎలాంటి మహిళలను వివాహం చేసుకోవాలనే అంశంపై తాను చేసినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కొన్ని వ్యాఖ్యలపై తాజాగా స్పందించారు. ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని ఆమె స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలు సులభంగా వైరల్ అవుతుండటం విచారకరమని ఆమె అన్నారు. ‘‘వర్జినిటీ ఉన్న అమ్మాయిని కాదు, మంచి గుణాలున్న మహిళను వివాహం చేసుకోండి. ఎందుకంటే వర్జినిటీ అనేది ఒక్క రాత్రితో పోతుంది కానీ, సభ్యత, సంస్కారం జీవితాంతం ఉంటాయి’’ అంటూ ప్రియాంక వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరిగింది. ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో, సదరు వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన ప్రియాంకా చోప్రా, వాటిని తీవ్రంగా ఖండిరచారు. ‘‘ఇలాంటి వ్యాఖ్యలు నేను చేయలేదు. ఈ విధంగా నేను ఎక్కడా మాట్లాడలేదు. ఇది కేవలం సామాజిక మాధ్యమాలలో ఎవరో సృష్టించిన వార్త మాత్రమే, ఇందులో ఎలాంటి నిజం లేదు’’ అని ఆమె స్పష్టం చేశారు. ఇతరుల దృష్టిని ఆకర్షించి, వైరల్ కావడం కోసం ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ఈ రోజుల్లో చాలా తేలికైపోయిందని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేశారు. ‘‘ఇలాంటి వార్తలను నమ్మే ముందు దయచేసి ఒక్కసారి క్రాస్ చెక్ చేసుకోండి. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతి వార్తనూ గుడ్డిగా నమ్మవద్దు’’ అని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి తప్పుడు సమాచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.‘‘ఇలాంటి వ్యాఖ్యలు నేను చేయలేదు. ఈ విధంగా నేను ఎక్కడా మాట్లాడలేదు. ఇది కేవలం సామాజిక మాధ్యమాలలో ఎవరో సృష్టించిన వార్త మాత్రమే, ఇందులో ఎలాంటి నిజం లేదు’’ అని ఆమె స్పష్టం చేశారు. ఇతరుల దృష్టిని ఆకర్షించి, వైరల్ కావడం కోసం ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ఈ రోజుల్లో చాలా తేలికైపోయిందని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేశారు.

# వర్జిన్ బాయ్స్.. నుంచి మరో బోల్డ్ సాంగ్




కుర్రకారును టార్గెట్ చేస్తూ పూర్తి బోల్డ్ జానర్‌లో తెరకకెక్కుతున్న రొమాంటిక్ కామెడీ చిత్రం వర్జిన్ బాయ్స్. ప్రస్తుతం సమాజంలో యువతీ యువకుల మధ్య ఉన్న రిలేషన్‌షిప్స్ గురించి వివరిస్తూ ఇండియాస్ మోస్ట్ డేరింగ్ రామ్‌కామ్ మూవీగా దయానంద్ దర్శకత్వంలో రాజా దరపునేని నిర్మించారు. గీతానంద్, మిత్రాశర్మ, శ్రీహన్, బిగ్‌బాస్ విన్నర్ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇటీవలే విడుదల చేసిన టీజర్, పాటలు యూత్‌లో మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. ఈనేపథ్యంలో తాజాగా బుధవారం మరో ఈవెంట్ నిర్వహించి సినిమా నుంచి డమ్ డమ్ డిగా డిగా అంటూ సాగే మరో క్లబ్, పబ్ రొమాంటిక్ పాటను రిలీజ్ చేశారు. ప్రణవ్ చాగంటి సాహిత్యం అందించిన ఈ పాటను యాసిర్ నిజార్ ఆలపించగా సమ్రాన్ సాయి సంగీతం అందించారు. అయితే ఈ గీతంలో సైతం గత పాటలానే అర్ధనగ్న దృశ్యాలు, ముద్దులు, తాగుడు సన్నివేశాలతోనే నింపేశారు.

# డ్రగ్స్ తీసుకుంటే బహిష్కరిస్తాం



హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నేడు జరిగిన 'అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, సినీ నటులు రామ్ చరణ్, విజయ్ దేవరకొండ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దిల్ రాజు మాట్లాడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమ లో డ్రగ్స్ వినియోగాన్ని కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని నార్కోటిక్ అధికారులను కోరారు. మలయాళ చిత్ర పరిశ్రమలో ఇప్పటికే డ్రగ్స్ తీసుకున్న వారిని బహిష్కరించే విధానం అమలులో ఉందని, అదే తరహాలో టాలీవుడ్‌లో కూడా ఇటువంటి నిర్ణయాన్ని త్వరలో అమలు చేసేందుకు TFDC ద్వారా చర్చలు జరుపుతామని తెలిపారు. ఈ విషయంపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సంప్రదింపులు జరిపి, అధికారిక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆయన సూచించారు.

# బీజేపీలో చేరనున్న నటి మీనా



అందాల నటి మీనా గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలనటిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మీనా.. గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలనటిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మీనా.. హీరోయిన్ గా, స్టార్ హీరోయిన్ గా తెలుగు, తమిళ భాషల్లో మంచి గుర్తింపును తెచ్చుకుంది. ఇక కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే ఆమె సాగర్ అనే వ్యక్తిని వివాహమాడి కొన్నేళ్ళు సినిమలకు దూరమైంది. ఇక ఈ జంటకు నైనీక అనే కూతురు కూడా ఉంది. ఆ చిన్నారి కూడా బాలనటిగా ఇండస్ట్రికి ఎంట్రీ ఇచ్చింది. దళపతి విజయ్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన తేరి సినిమాలో విజయ్ కూతురుగా నైనీక నటించి మెప్పించింది. ఇక కూతురు పెద్దది కావడంతో మీనా కూడా రీఎంట్రీ ఇచ్చి సహాయనటిగా నటించడం మొదలుపెట్టింది. ఇక ఆ సమయంలోనే మీనా బారత సాగర్ అనారోగ్యంతో మరణించిన విషయం తెల్సిందే. అతి చిన్న వయస్సులోనే భర్తను పోగొట్టుకున్న మీనా క్రుంగిపోకుండా.. కూతురు కోసం సంపాదించడం మొదలుపెట్టింది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో నటిస్తూ బిజీగా మారింది. ఇక తాజాగా మీనా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. దానికి కారణం ఈ మధ్యనే మీనా.. ఢల్లీి వెళ్ళి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ను కలవడం జరిగింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన సోషల్ మీడియా ద్వారా తెలిపింది. రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ను కలవడం చాలా గౌరవంగా ఉందని, ఆయనను చూసి చాలా నేర్చుకున్నాను అని చెప్పకొచ్చింది. ‘ మిమ్మల్ని కలవడం చాలా గౌరవంగా భావిస్తున్నాను సర్. మీ దగ్గరనుంచి నేను చాలా నేర్చుకున్నాను. అవన్నీ నాకు భవిష్యత్ ను ఎంతో నమ్మకంగా నడిపించడంలో సహాయపడతాయని నేను నమ్ముతున్నాను. మీ విలువైన సమయం నాకు ఇచ్చినందకు ధన్యవాదాలు’ అంటూ చెప్పకొచ్చింది. ఇక ఈ ఫోటో చూసినవారందరూ.. మీనా బీజేపీలో చెరబోతుందని మాట్లాడుకుంటున్నారు. అసలు నటి అయిన మీనా.. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ను కలవడం వెనుక ఆంతర్యం ఏంటి.. ? నిజంగానే ఆమె రాజకీయాల్లోకి వస్తుందా.. ? ఆమె వెనుక ఉన్నది ఎవరు.. ? అని ఆరాలు తీయడం మొదలు పెట్టారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# రెండో టెస్ట్ కూర్పుపై మల్లగుల్లాలు



హెడిరగ్లీ టెస్ట్‌లో చాలావరకూ ఆధిపత్యం ప్రదర్శించి.. పటిష్ట స్థితిలో ఉన్నట్టుగా కనిపించిన టీమిండియా అనూహ్యంగా పరాజయంపాలు కావడం నిజంగా జీర్ణించుకోలేనిదే. కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సేన ఓటమికి పేస్ బౌలర్లే కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన శార్దూల్ ఠాకూర్ తన ఎంపికకు న్యాయం చేయలేకపోయాడు. బ్యాటింగ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 5 పరుగులు మాత్రమే చేసిన శార్దూల్, రెండే వికెట్లు పడగొట్టాడు. ఇక ఎనిమిదేళ్ల తర్వాత జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్ విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలో వచ్చే బుధవారం నుంచి బర్మింగ్‌హామ్‌లో జరిగే రెండో టెస్ట్‌లో పాల్గొనే భారత జట్టు కూర్పు మేనేజ్‌మెంట్‌కు పెద్ద సవాల్‌గా మారింది. పని భారం కారణంగా బుమ్రాకు విశ్రాంతినిస్తే బౌలింగ్ మరింత బలహీనపడే అవకాశం ఉంది. భారత బౌలర్లలో క్రమశిక్షణ, నిలకడ లోపించిందని పలువురు మాజీలు ఆరోపిస్తున్నారు. ఒకవైపు బుమ్రా తీవ్రంగా శ్రమిస్తున్నా.. ప్రసిద్ధ్ కృష్ణ, శార్దూల్ చెత్త బంతులతో ఇంగ్లండ్‌కు పుంజుకొనే అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో రెండో టెస్ట్‌కు శార్దూల్ స్థానంలో కుల్దీపను తీసుకోవాలనే వాదన బలంగా వినిపిస్తోంది. ఒకవేళ కరుణ్ నాయర్‌ను పక్కనబెడితే.. నితీశ్ కుమార్‌కు చాన్స్ దక్కవచ్చు.

**అతడే ఎందుకు?**

ఎన్నో ఏళ్లుగా జట్టులో కీలకంగా ఉన్న రోహిత్, కోహ్లీ, అశ్విన్ లేకుండా భారత్ తొలిసారి బరిలోకి దిగింది. అయితే, బ్యాటింగ్ విభాగం ఫర్వాలేదనిపించినా.. అశ్విన్ లేని లోటు కనిపించింది. జడేజా కూడా పెద్దగా ప్రభావం చూపలేక పోయాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ బ్యాటర్లను కట్టడి చేయాలంటే ఏదో మ్యాజిక్ చేయగల స్పిన్నర్ అవసరం. అనుభవంతోపాటు వికెట్లు పడగొట్టగల నేర్పు కూడా ఉన్న కుల్దీప యాదవ్‌తోనే అది సాధ్యమని మాజీలు సూచిస్తున్నారు. అవసరమైతే అతడి కోసం పేసర్‌నైనా త్యాగం చేయాలని చెబుతున్నారు. కాగా, బుమ్రాకు విశ్రాంతినిచ్చే పక్షంలో అర్ష్‌దీపను తీసుకోవచ్చని చెబుతున్నారు.

**సుదర్శన్‌కు గాయం?**

తొలి టెస్టులో ఓడిన భారత్‌కు మరో చేదు వార్త. హెడిరగ్లీలో అరంగేట్రం చేసిన బ్యాటర్ సాయి సుదర్శన్‌కు గాయమైనట్టు సమాచారం. ఫీల్డింగ్ చేస్తుండగా అతడి భుజానికి దెబ్బతగిలినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బర్మింగ్‌హామ్‌లో జరిగే రెండో టెస్ట్‌కు అతడు ఫిట్‌గా లేడట. కాగా, కవర్‌గా ఇంగ్లండ్‌లోనే ఉంచిన పేసర్ హర్షిత్ రాణాను మేనేజ్‌మెంట్ విడుదల చేసింది. రెండో టెస్ట్‌కు అతడు జట్టుతో ఉండబోడని బోర్డు అధికారి ఒకరు చెప్పారు.

**బుమ్రాపై మరో ఆలోచన లేదు**

తొలి టెస్ట్‌లో ఓటమితో భారత జట్టు ప్రణాళికల్లో మార్పులుంటాయని భావించారు. బుమ్రా మూడు కంటే ఎక్కువ టెస్ట్‌లు ఆడే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే, అలాంటిదేమీ లేదని విలేకరుల సమావేశంలో కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. 'మా ప్రణాళికల్లో ఎటువంటి మార్పు లేదు. పనిభారం పడకుండా బుమ్రాను కాపాడుకోవడం ఎంతో ముఖ్యం. అతడు జట్టులో ఉంటే పరిస్థితులు ఎలా ఉంటాయో తెలిసిందే. బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడతాడని ముందుగానే నిర్ణయం తీసుకొన్నామ'ని గంభీర్ తెలిపాడు. బుమ్రా గైర్హాజరీలో మిగతా బౌలర్లు ఆ బాధ్యత తీసుకొంటారని తాను భావిస్తున్నట్టు చెప్పాడు. ప్రతి టెస్ట్‌కు బౌలర్లపై తీర్పులు ఇచ్చుకొంటూ పోతే.. వారు మెరుగుపడేది ఎలా? అని ఎదురు ప్రశ్నించాడు. రెండు ఇన్నింగ్స్‌లోనూ శతకాలు బాదిన రిషభ్ పంత్‌ను ప్రత్యేకంగా ప్రశంసించేందుకు గౌతీ ఆసక్తి చూపలేదు. మరో ముగ్గురు కూడా సెంచరీలు చేశారన్నాడు. జట్టు ఓడినప్పుడు దేనికీ విలువ ఉండదని చెప్పాడు. ఈ సిరీస్‌లో కోహ్లీ ఆడి ఉంటే భారీగా పరుగులు సాధించేవాడని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నాడు. అతడి వయసు, ఫిట్‌నెస్ రీత్యా టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించడం ఎంతో ఆశ్చర్యం కలిగించిందని చెప్పాడు. 'ఐదేళ్లుగా అతడి ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉన్నా.. విరాట్ లాంటి వాళ్లు తమను తాము కొత్తగా ఆవిష్కరించుకోగలరు. ఇంగ్లండ్ టూర్‌కు అతడు వచ్చుంటే తప్పకుండా పరుగుల వరద పారించేవాడు. కానీ, విరాట్ మాత్రం ఇక చాలు అని అనుకొన్నాడ'ని గంగూలీ అన్నాడు.

# క్రికెట్ టీమ్‌ను కొన్న సల్మాన్ ఖాన్




క్రికెట్ టీమ్‌ను కొన్న సల్మాన్ ఖాన్ బాలీవుడ్ అగ్రనటుడు సల్మాన్ ఖాన్ క్రికెట్ టీమ్‌కు ఓనర్ అయ్యాడు. గత రెండు సీజన్లుగా దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను అలరిస్తున్న ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పీఎల్)లో సల్లూ భాయ్.. ఢల్లీ ఫ్రాంచైజీని దక్కించుకున్నాడు. బాలీవుడ్ అగ్రనటుడు సల్మాన్ ఖాన్ క్రికెట్ టీమ్‌కు ఓనర్ అయ్యాడు. గత రెండు సీజన్లుగా దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను అలరిస్తున్న ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పీఎల్)లో సల్లూ భాయ్.. ఢల్లీ ఫ్రాంచైజీని దక్కించుకున్నాడు. టెన్నిస్ బాల్‌తో ఆడే ఈ టోర్నీలో ఇదివరకే అమితాబ్ బచ్చన్ (ముంబై), సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్ (కోల్‌కతా), అక్షయ్ కుమార్ (శ్రీనగర్), హృతిక్ రోషన్ (బెంగళూరు), రామ్‌చరణ్ (హైదరాబాద్), సూర్య (చెన్నై) వం టి సెలబ్రిటీలు ఫ్రాంచైజీలను కలిగిఉండగా తాజాగా ఈ జాబితాలో సల్మాన్ చేరాడు. సల్మాన్ ఈ టోర్నీలో భాగస్వామి అయ్యాడని ఐఎస్‌పీఎల్ కమిషనర్ సూరజ్ సమత్ ధృవీకరించాడు. త్వరలోనే అహ్మదాబాద్ ఫ్రాంచైజీ ఓనర్ వివరాలు వెల్లడిస్తామని ఆయన అన్నారు.

భారత్‌కు చెందిన తొమ్మిదేండ్ల పిల్లాడు ఆరిత్ కపిల్.. ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌పై గెలిచినంత పనిచేశాడు. ఓ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ వేదికగా జరిగిన 'ఎర్లీ టైటిల్డ్ ట్యూస్‌డే' టోర్నీలో భాగంగా కార్ల్‌సన్‌తో తలపడ్డ ఆరిత్.. తనదైన ఎత్తులతో చెస్ దిగ్గజానికి చెమటలు పట్టించాడు. ఆఖరి వరకూ గేమ్‌ను సొంతం చేసుకునే రేసులో ఉన్న ఆరిత్.. చివర్లో తనకు లభించిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంలో తడబడటంతో గేమ్ డ్రాగా ముగిసింది. ఇదిలాఉండగా టోర్నీలో భారత్‌కే చెందిన వి. ప్రణవ్.. 10 పాయింట్లతో అగ్రస్థానాన నిలిచి టైటిల్ సొంతం చేసుకున్నాడు.

# కార్ల్‌సన్‌కు ఝలక్ ఇచ్చిన 9 ఏండ్ల బాలుడు








# ఫైనల్‌కు అభయ్, అన్హాత్ జోడీ ఏషియన్ స్క్వాష్ చాంపియన్‌షిప్

ఫైనల్‌కు అభయ్, అన్హాత్ జోడీ ఏషియన్ స్క్వాష్ డబుల్స్ చాంపియన్‌షిప్‌లో భారత ఆటగాళ్లు ఫైనల్‌కు దూసుకెళ్లారు. మలేషియాలోని కుచిం గ్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో టాప్ సీడ్ అన్హాత్ సింగ్‌అభయ్ సింగ్ ద్వయం.. మి క్స్‌డ్ డబుల్స్‌లో ఫైనల్ చేరారు. ఏషియన్ స్క్వాష్ డబుల్స్ చాంపియన్‌షిప్‌లో భారత ఆటగాళ్లు ఫైనల్‌కు దూసుకెళ్లారు. మలేషియాలోని కుచిం గ్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో టాప్ సీడ్ అన్హాత్ సింగ్‌అభయ్ సింగ్ ద్వయం.. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఫైనల్ చేరారు. సెమీస్‌లో ఈ జోడీ.. 21 (118, 10 11, 115)తో మలేషియా ద్వయం అమనికమల్‌ను చిత్తుచేసింది. మహిళల డబుల్స్‌లో అన్హాత్‌చిన్న ప్ప.. 20 (117, 116)తో సెమీస్‌లో హాంకాంగ్‌కు చెందిన క్రిస్టి వొంగ్‌టొబి సియిను ఓడిరచింది. పురుషుల డబుల్స్‌లో అభయ్‌సెంథిల్ కుమార్.. ఫైనల్ చేరారు.

# భారత్, ఇంగ్లాడ్ టెస్ట్‌ల మధ్య జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి.. నిజమేనా..




భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో 01 తేడాతో వెనుకబడి ఉన్నప్పటికీ, ఇంకా సిరీస్ గెలిచే అవకాశం ఉంది. ఈ క్రమంలో జస్ప్రీత్ బుమ్రాకు పలు టెస్టుల్లో విశ్రాంతి ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అయితే నిజంగా మార్పులు చేస్తారా లేదా అనేది చూద్దాం. భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు బయలుదేరినప్పుడు, గెలుస్తుందని అందరికీ చాలా ఆశలు ఉన్నాయి. మొదటి మ్యాచులో పలువురు ఆటగాళ్లు సెంచరీలు సాధించగా, జస్ప్రీత్ బుమ్రా సత్తా చాటి ఐదు వికెట్లు తీసినా కూడా లీడ్స్‌లో జరిగిన మ్యాచ్ భారత్ ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన వ్యక్తిగత ప్రదర్శనలు ఉన్నప్పటికీ, జట్టు తుది ఫలితాన్ని మార్చుకోలేకపోయింది. ప్రస్తుతం భారత జట్టు 01 తేడాతో వెనుకబడి ఉంది. ఇంగ్లాండ్‌తో ఆడిన తొలి టెస్ట్‌లో ఓటమి పాలైంది. ఈ సందర్భంగా బుమ్రాకు విశ్రాంతి ఇవ్వడం అనే అంశం వెలుగులోకి వచ్చింది. భా రీ స్థా యి లో ఓపెనింగ్ దీనిపై రవిచంద్రన్ అశ్విన్ స్పందించి బు మ్రా కు వి శ్రాం తి ఇ వ్వ డం కం టే , అ త ను రెండో టెస్ట్ ఆడాలని, 11 తేడాతో సిరీస్‌ను సమం చేయడానికి ప్రయత్నించాలని అభిప్రాయపడ్డారు. భారత బౌలింగ్ యూనిట్‌లో జస్ప్రీత్ బుమ్రా పేస్ అటాక్‌ను ఆధిపత్యం చూపించినప్పటికీ, ఇంగ్లాండ్ పర్యటనలో అతనికి పెద్దగా సపోర్ట్ లభించలేదు. లీడ్స్ మ్యాచ్‌లో, బుమ్రా రెండు ఇన్నింగ్స్‌లలో దాదాపు 45 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఇది భారత బౌలర్ల మధ్య రెండో అత్యధిక ఓవర్ల మ్యాచ్ అని చెప్పవచ్చు. దీంతో అతనికి రెస్ట్ అవసరం అని చెబుతున్నారు. ఒకవేళ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చి, అతను కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి అవకాశం ఇవ్వాలనుకుంటే, అతని శారీరక దశలను మెరుగుపరచడానికి దోహదం చేస్తుంది. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో ఆడిన తర్వాత, అతను తన శక్తిని పూర్తిగా వినియోగించి, జట్టు విజయం కోసం పోరాడాడు. ఈ నేపథ్యంలో అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఈ విషయంపై చర్చించారు. మొదట, ఇంత మంచి టెస్ట్ ఆడిన తర్వాత, జట్టులో పలు మార్పులు చేయడం ఇష్టపడనని పేర్కొన్నాడు. మేము 10 తేడాతో వెనుకబడి ఉన్నామని పరిగణనలోకి తీసుకుంటే, జస్ప్రీత్ బుమ్రాకు రెండో టెస్ట్ ఆడమని, సిరీస్‌ను సమం చేయాలని సూచిస్తానని చెప్పాడు.

ఆ తర్వాత అతను విశ్రాంతి తీసుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశాడు. అశ్విన్ ఇచ్చిన ఈ ఆలోచన, జట్టులో మార్పులు చేసే బదులు క్రమబద్ధమైన విధానం పాటించాలని సూచిస్తుంది. భారత జట్టుకు సుదీర్ఘ పర్యటనలో ఆటగాళ్లపై ఒత్తిడి వంటివి పరిగణలోకి తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఇంగ్లాండ్ టూర్‌లో, శార్దూల్ ఠాకూర్ బ్యాటింగ్ లో తన ప్రతిభను చూపించాడు. చివరి రోజు, మ్యాచ్ సమీపిస్తున్న సమయంలో, అతను రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. అతని ప్రతిభ పట్ల చాలామంది క్రికెట్ దిగ్గజాలు ప్రశంసలు కురిపించారు. దీంతోపాటు నితీష్ రెడ్డిపై కూడా ఆశలు ఉన్నాయి. ఆస్ట్రేలియా బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో నితీష్ రెడ్డి అద్భుతమైన ప్రదర్శన చేశాడు. అతను ఐపీఎల్లో కూడా మంచి ఫామ్‌లో ఉన్నాడు. అయితే, నితీష్ రెడ్డిని టాప్ 6 బ్యాటర్‌గా ఇంగ్లాండ్ పర్యటనలో ఉపయోగించాలా లేదా అని జట్టు ఆలోచిస్తోంది.

# రాణించిన లంక బౌలర్లు




స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి టెస్టులో విఫలమైనా కొలంబో ఆతిథ్యమిస్తున్న రెండో టెస్టులో మాత్రం లంక బౌలర్లు రాణించారు. బుధవారం ప్రారంభమైన మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లాదేశ్.. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి టెస్టులో విఫలమైనా కొలంబో ఆతిథ్యమిస్తున్న రెండో టెస్టులో మాత్రం లంక బౌలర్లు రాణించారు. బుధవారం ప్రారంభమైన మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లాదేశ్.. బ్యాటింగ్ వైఫల్యంతో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. మొదటి టెస్టులో శతకాలతో విజృంభించిన కెప్టెన్ నజ్ముల్ హోసేన్ శాంతో (8)తో పాటు ముష్ఫీకర్ రహీమ్ (35) ఆ ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయారు. ఓపెనర్ షద్మాన్ ఇస్లాం (46) టాప్ స్కోరర్. లిటన్ దాస్ (34), మెహిది హసన్ మిరాజ్ (31) ఫర్వాలేదనిపించారు. లంక బౌలర్లలో విశ్వ ఫెర్నాండో, అసిత దినుష తలా రెండు వికెట్లు పడగొట్టారు.

# త్వరలో టీపీబీఎల్



త్వరలో మరో లీగ్ క్రీడాభిమానులను అలరించబోతున్నది. తెలంగాణ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్(టీపీబీఎల్) అన్ని హంగులతో రాబోతున్నది. ఆరు జట్ల కలయికతో వచ్చే నెల 3 నుంచి 6వ తేదీ వరకు టీపీబీఎల్ ప్రి సీజన్ జరుగనుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి దాదాపు 500 మందికి పైగా ప్లేయర్లు పోటీపడే అవకాశమున్న లీగ్‌కు సంబంధించిన వివరాలను అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడిరచారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లీగ్ వివరాలను ప్రకటించారు. లీగ్‌లో ఆరు జట్లు హైదరాబాద్ హాక్స్, రంగారెడ్డి రైనోస్, వరంగల్ వారియర్స్, కరీంనగర్ కింగ్స్, నిజామాబాద్ నవాబ్స్, మహబూబ్‌నగర్ బుల్స్ పోటీపడనున్నట్లు టీబీఏ అధ్యక్షుడు రావుల శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిభ కల్గిన ప్లేయర్లను వెలుగులోకి తీసుకొచ్చేందుకు టీపీబీఎల్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in